వాలీబాల్ కోర్టును ప్రారంభించిన ఎస్పీ

వాలీబాల్ కోర్టును ప్రారంభిస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, జూలై 31 : జిల్లా పోలీస్ స్టేషన్‌ఆవరణలోని పరేడ్ గ్రౌండ్‌లో బుధవారం సాయంత్రం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ వాలీబాల్ కోర్టును ప్రారంభించారు. అనంతరం తోటి పోలీస్ సిబ్బందితో కలిసి ఆయన వాలీబాల్ ఆడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, రోజూ ఏదో ఒక క్రీడపై దృష్టి పెడితే ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో అదనపు అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్, డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ కనకయ్య, ఎస్సైలు గోవర్ధన్, నరేందర్‌రెడ్డి, ఆర్ఎస్ఐ గౌస్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంపై కేంద్రం నిర్లక్ష్యం

కేంద్ర బడ్జెట్ పత్రాలను దహనం చేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్, జూలై 31 : ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి సరైన నిధులు కేటాయించలేదని, సవరించి అధిక నిధులు కేటాయించాలని సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, రాష్ట్ర నాయకుడు వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బడ్జెట్ పత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ రైతాంగానికి ఏమాత్రం చేయూతనిచ్చేది కాదన్నారు. మద్దతు ధర చట్టం గురించి మాట్లాడలేదని, వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలన్నారు. మద్దతు ధర కోసం స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో హామీలను అమలు చేయాలన్నారు. రుణమాఫీ అర్హులందరికీ చేయాలన్నారు. కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కోకన్వీనర్ బాల్‌రెడ్డి, కృష్ణాజీ, జిల్లా కమిటీ సభ్యులు రమేశ్, వెంకటేశ్, బాలరాజు, నాయకులు సత్యనారాయణ, శివ, గోపి, రాములు, వెంకటస్వామి, క్రాంతి, లింగం తదితరులు పాల్గొన్నారు.

ఉద్దమ్‌సింగ్ చమర్‌కు ఘన నివాళి

ఉద్దమ్‌సింగ్ చమర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

బిజినేపల్లి, జూలై 31 : విప్లవజ్వాల, గద్దర్ పార్టీ లీడర్ ఉద్దమ్‌సింగ్ చమర్ వర్ధంతిని బుధవారం మండలంలోని గంగారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజారాం ప్రకాశ్, రాజప్ప, రత్నశేఖర్, అశోక్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలో మోస్తరు వర్షం

నాగర్‌కర్నూల్ పట్టణంలో కురుస్తున్న వర్షం

నాగర్‌కర్నూల్, జూలై 31 : జిల్లాలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి జిల్లావ్యాప్తంగా మోస్తరు వర్షం కురిసింది. రాత్రి 7:30 గంటల నుంచి 8:30 గంటల వరకు మోస్తరు నుంచి భారీగా వర్షం పడడంతో జిల్లాలోని పెంట్లవెల్లి, తిమ్మాజిపేట మండలాల్లో మినహా అన్ని మండలాల్లో వర్షపాతం నమోదైంది. బిజినేపల్లిలో 26.4 మి.మీ, నాగర్‌కర్నూల్‌లో 27.4 మి.మీ, తాడూరులో 46.0మి.మీ, ఊర్కొండలో 20.2 మి.మీ, వెల్దండలో 26.8 మి.మీ, చారకొండలో 48.2 మి.మీ, వంగూరులో 27.0 మి.మీ, కల్వకుర్తిలో 21.4 మి.మీ, తెలకపల్లిలో 6.6 మి.మీ, ఉప్పునుంతల 11.0 మి. మీ, అచ్చంపేట 10.4 మి.మీ, అమ్రాబాద్ లో 22.4 మి.మీ, పదరలో 35.2 మి.మీ, బల్మూర్‌లో 1.0 మి.మీ, లింగాల 6.4 మి.మీ, పెద్దకొత్తపల్లి 3.8 మి.మీ, కోడేరులో 1.8 మి.మీ, కొల్లాపూర్‌లో 18.2 మి.మీ వర్షపాతం నమోదైంది. దీంతో జిల్లా వ్యాప్తంగా 361.1 మి. మీటర్లు కాగా సగటున 18.1 మిలీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

బాలరాజు సేవలు అభినందనీయం

నాగర్‌కర్నూల్, జూలై 31 : జిల్లా సివిల్ సప్లయ్‌లో పనిచేస్తూ గుర్తింపు పొందిన డీఎం బాలరాజు సేవలు అభినందనీయమని అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. ఆయన పదవీ విరమణ పొందిన సందర్భంగా బుధవారం స్థానికంగా ఓ ఫంక్షన్‌హాల్‌లో సివిల్‌సప్లయ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కట్టా బాలరాజు, స్వప్న దంపతులను అదనపు కలెక్టర్ శాలువాలతో సన్మానించారు.

బాలరాజు దంపతులను సన్మానిస్తున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

చెప్పేది కొండంత.. చేసేది గోరంత

- హామీల అమలులో కాంగ్రెస్ విఫలం
- మళ్లీ గులాబీ పార్టీదే అధికారం
- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్‌యాదవ్

మాట్లాడుతున్న బైకని శ్రీనివాస్‌యాదవ్

బిజినేపల్లి, జూలై 31 : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది కొండంత.. చేసేది రవ్వంతగా ఉన్నదని, పథకాల అమలులో గందరగోళం నెలకొన్నదని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి తిరిగి బీఆర్ఎస్‌లో చేరడం హర్షించదగ్గ విషయమన్నారు. త్వరలోనే మరికొందరు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరుతారన్నారు. గతంలో రేవంత్‌రెడ్డి పార్టీ మారిన ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలని ప్రగల్భాలు పలికి ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. కేసీఆర్ సర్కారులో ఇచ్చిన 30వేల ఉద్యోగాలకే ఇప్పుడు పోస్టింగ్‌లు ఇస్తూ తామే ఉద్యోగాలను ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రుణమాఫీలో లేనిపోని షరతులతో చాలా మంది రైతులకు మాఫీ కాలేదని విమర్శించారు. అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన పింఛన్లు, రైతుబంధు తదితర హామీలను నేటికీ నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో కరెంట్ కష్టాలు ఎక్కువయ్యాయన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే బాగుందని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. సమావేశంలో నాయకులు నాగరాజు, రామునాయక్, జహంగీర్, శివ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో గంజాయి విక్రయదారులు?

నాగర్‌కర్నూల్, జూలై 31 : పట్టణంలో ఇద్దరు గంజాయి విక్రయదారులను బుధవారం స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరు హైదరాబాద్ నుంచి వచ్చిన ఓ బస్సులో దిగి బస్టాండ్ ప్రాంతంలో ఘర్షణ పడుతుండగా, గమనించిన స్థానికులు పోలీసులకు సమాచార మిచ్చారు. ఘటన వద్దకు చేరుకున్న పోలీసులకు ఘర్షణ పడుతున్న వ్యక్తుల ప్రవర్తనలో అనుమానం వచ్చి అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. దీంతో వారు అప్పటికే గంజాయి తీసుకొని ఉండడంతో తనిఖీలు చేయగా, వారి వద్ద 27 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. విచారణ చేపడుతున్న పోలీసులకు దాదాపు 15 మంది పేర్లు వెల్లడించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లోని ధూల్‌పేట నుంచి గంజాయి రవాణా అవుతున్నట్లు తెలిసింది. ఈవిషయమై సీఐ కనకయ్యను వివరణ కోరగా, విచారణ చేస్తున్నామని, పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాత వెల్లడిస్తామని పేర్కొన్నారు.

టీజేఏసీ కోచైర్మన్‌గా రఘునందన్‌రెడ్డి

కల్వకుర్తి రూరల్, జూలై 31 : టీజేఏ సీ ఉపాధ్యాయ సంఘం కోచైర్మన్‌గా రఘునందన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శైలం, ప్రధాన కార్యదర్శి రవీందర్ తదితరులు బుధవారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

కల్వకుర్తి రూరల్, జూలై 31 : కల్వకుర్తి మండలం కుర్మిద్దలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. సీసీ కెమెరాలతో నేరాల నివారణకు సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను సత్కరించారు.

రెడ్డిభవన నిర్మాణానికి భూమిపూజ

బల్మూరు, జూలై 31 : మండల కేంద్రంలోని రెడ్డిభవనం నిర్మాణానికి సంఘం ఆధ్వర్యంలో బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో రుక్మారెడ్డి, చుక్కారెడ్డి, వెంకట్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శాంతన్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి,రఘుమరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

శివాలయ నిర్మాణానికి విరాళం

ఊర్కొండ, జూలై 31 : మండలంలోని ఇప్పలపహాడ్‌లో శివాలయం, హనుమాన్ ఆలయాల నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు అధినేత వెంకటేశ్ సిమెంట్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వెల్దండ, జూలై 31 : మండలంలోని అజిలాపూర్‌కు చెందిన పల్చ జంగమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఉప్పల ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్ రూ.3వేలు, గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రమేశ్‌గౌడ్ రూ.3 వేలు చొప్పున ఆర్థికసాయం మృతురాలి మనువడు శ్రీ నుకు అందజేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు రాములు, పరమేశ్, రామస్వామి, మల్లయ్య, బుచ్చయ్య, పెద్దయ్య, కుమార్, తిర్పతయ్య, యాదగిరి, శివ ఉన్నారు.

అర్థికసాయం అందజేత..

ఊర్కొండ, జూలై 31 : మండలంలోని రాంరెడ్డిపల్లి, రాచాలపల్లి, నర్సంపల్లి, ఇప్పపహాడ్, బొమ్మరాజుపల్లి గ్రామాల్లో బుధవారం అనారోగ్యంతో మృతిచెందిన వివిధ కుటుంబాలకు నిఖిల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, అనీల్‌రెడ్డి ఆర్థికసాయం అందజేశారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

అమ్రాబాద్, జూలై 31 : మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో మోహన్‌లాల్ అధ్యక్షతన మండలస్థాయి అధికారులతో సామాజిక తనిఖీపై సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఉపాధి పనులు, హరితహారం, సీజనల్ వ్యాధుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రైతు లక్ష్మయ్యకు మాజీ ఎమ్మెల్యేల నివాళి



లక్ష్మయ్య అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

వంగూరు, జూలై 31 : మండల కేంద్రానికి చెందిన రైతు కొమ్ము లక్ష్మయ్య మంగళవారం వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న అచ్చంపేట, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, జైపాల్‌యాదవ్, మాజీ ఎంపీ రాములు బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. లక్ష్మయ్య భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అచ్చంపేట రూరల్, జూలై 31 : మండలంలోని చెదురుబావితండాకు చెందిన రామవత్ వేణుశ్రీ(7)హైదరాబాద్‌లోని చైతన్య కళాశాలలో చదువుతూ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బుధవారం చెదురు బావితండాకు చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. విద్యార్థిని తండ్రి రమావత్ హరీశ్‌నాయక్‌తో మాట్లాడారు. కార్యక్రమంలో హన్మంత్‌నాయక్, వంశీనాయక్, జైపాల్, అమీనొద్దీన్, వెంకటయ్య, రహమత్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ నాయకుడు శేఖర్

పెద్దకొత్తపల్లి, జూలై 31 : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైందని టీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు శేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లను ఆయన సందర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, కాస్మోటిక్ చార్జీలు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులే అధికంగా ఉన్నారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, లేదంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

చేతులెత్తి చెబుతున్న విద్యార్థులు

నాగర్‌కర్నూల్, జూలై 31 : అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ సీహెచ్ రామేశ్వర్ విద్యార్థులకు సూచించారు. షీటీం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని సూచించారు. విద్యార్థినులకు సోషల్ మీడియా వాడకం, గర్ల్‌ఛైల్డ్ ప్రొటెక్షన్, ఇంటర్నెట్ వాడుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అత్యవసర సమయంలో ఉపయోగించే డయల్ 100 ప్రాధాన్యత గురించి తెలిపారు. మీరంతా ఏ సమస్య వచ్చినా చెబుతారా అంటూ ఏఎస్పీ అడుగగా, విద్యార్థినులు చేతులెత్తారు. కార్యక్రమంలో షీటీం ఇన్‌చార్జి ఏఎస్ఐ విజయలక్ష్మి, షీటీం సభ్యులు వెంకటయ్య, వెంకట్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలి

తాడూరు, జూలై 31 : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో జ్యోతి అన్నారు. మండలంలోని యాదిరెడ్డిపల్లి కేఎల్ఐ కాల్వకు ఇరువైపులా ఉన్న గుట్టపైన అధికారులు బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందని, అన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలన్నారు. గ్రామాలకు కేటాయించిన టార్గెట్‌ను పూర్తి చేయాలని సూచించారు. గుట్టపై మొత్తం 600 మొక్కలను నాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో చంద్ర సిద్దార్థ, పంచాయతీ కార్యదర్శి సునీత, ఫీల్డ్ అసిస్టెంట్ మశన్న, సిబ్బంది జంగయ్య, పార్వతమ్మ, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ సమస్యలను తెలపాలి

అమ్రాబాద్, జూలై 31 : రైతులు తమ సమస్యలను తెలపాలని మండల వ్యవసాయాధికారి సందీప్ బుధవారం తెలిపారు. రుణమాఫీ, రెన్యూవల్ వంటి తదితర సమస్యలున్న రైతులు మండల కేంద్రంలోని రైతు వేదికలో సంబంధిత వ్యవసాయాధికారులకు గ్రీవెన్స్ పత్రాన్ని అందించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రుణమాఫీలో మండలంలో మొదటి విడత 1,039మందికి మాఫీ అయ్యిందని, రెండో విడుతలో 969 మంది రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని చెప్పారు. రుణాలలో సమస్యలు ఉంటే గ్రీవెన్స్ పత్రాన్ని అందజేస్తే జిల్లా అధికారులకు పంపిస్తామని తెలిపారు.

సామాజిక తనిఖీపై సమావేశం

వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

బల్మూరు, జూలై 31 : మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకంలో రూ.6లక్షల 19,504 అక్రమలు జరిగినట్లు డీఆర్‌డీవో చిన్న ఓబులప్ప తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయం ఎదుట 14వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2023 నుంచి ఏప్రిల్ 2024 వరకు ఉపాధి పనులకు ప్రభుత్వం రూ.4కోట్ల 36లక్షలు మంజూరు చేసిందన్నారు. రూ.4లక్షల70,504 రికవరీ కాగా, రూ.లక్షా 49వేలు జరిమానా వేశామన్నారు. మండలంలో రూ.6లక్షల 19,504 తనిఖీల్లో అక్రమాలు జరిగినట్లు గుర్తించామన్నారు. ఉపాధి హామీ పనులపై పూర్తిస్థాయి విచారణ చేపట్టామని, తగిన చర్యలు సుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి నజీర్, ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో రాఘవులు, ఏపీవో సువర్ణ ఉన్నారు.

4న మెగా రక్తదాన శిబిరం

కల్వకుర్తి, జూలై 31 : కల్వకుర్తి పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో ఈనెల 4వ తేదీన లయన్స్‌క్లబ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఉప్పల మిత్ర మండలి సభ్యుడు గణేశ్ బుధవారం పేర్కొన్నారు.

నేడు శ్రీశైలానికి ఏపీ సీఎం

- కృష్ణమ్మకు చంద్రబాబు జలహారతి
- కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

శ్రీశైలంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీస్ బలగాలు

శ్రీశైలం, జూలై 31 : కృష్ణమ్మకు జలహారతి సమర్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఉదయం శ్రీశైలానికి వస్తున్నారని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా తెలిపారు. ఉదయం 10:30 గంటలకు చేరుకొని మధ్యాహ్నం 12:30 గంటలకు తిరిగి వెళ్తారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అన్ని శాఖల అధికారులు ప్రత్యేక భద్రతా విభాగాలు సుమారు 1100 మందితో 11 సెక్టార్లుగా విభజించి పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. గ్రేహౌండ్స్, స్పెషల్‌పార్టీ బలగాలతో అటవీ ప్రాంతాలన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు.

గిరిజన బీఎడ్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

అమ్రాబాద్, జూలై 31 : ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక గిరిజన బీఎడ్ కళాశాల, భద్రాచలంలో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మన్ననూర్ ప్రాజెక్టు అధికారి రోహిత్‌గోపిడి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంత గిరిజన అభ్యర్థుల కోసం భద్రాచలంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి 100 సీట్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతానికి చెందిన గిరిజన విద్యార్థులు డిగ్రీలో కనీసం 40శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారికి అవకాశముందన్నారు. మహిళలకు ప్రత్యేక కేటగిరి ఉంటుందని, దరఖాస్తులను మండలంలోని మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో ఆగస్టు 23వ తేదీ వరకు అందించాలని సూచించారు. మరిన్ని వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ వీరనాయక్ 89784 77345 ఫోన్‌నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

వసతిగృహాన్ని తనిఖీ చేసిన అధికారులు

బల్మూరు, జూలై 31 : మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో రాఘవులు బుధవారం తనిఖీ చేశారు. హాస్టల్‌లో సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వార్డెన్ కుర్వమ్మ విధులను సరిగా నిర్వహించడం లేదని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. అధికారుల వెంట ఎస్‌వో లలిత, నాయకులు వెంకట్‌రెడ్డి, ఖదీర్, చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

నేడు సరుకుల సరఫరాకు టెండర్లు

నాగర్‌కర్నూల్, జూలై 31 : జిల్లాలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాలు, మోడల్ స్కూల్స్, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఈ విద్యా సంవత్సరానికి సరుకులు సరఫరా చేసేందుకు ఇదివరకే వేసిన టెండర్లను ఆగస్టు 1వ తేదీన కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సీతారామారావు ఆధ్వర్యంలో ఎంపిక ఉంటుందని డీఈవో గోవిందరాజులు ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని 20 కేజీబీవీలు, 2 మోడల్ స్కూల్స్, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలకు 2024-25 విద్యా సంవత్సరానికి సరుకులు, పండ్లు, కూరగాయలు, గుడ్లను పంపిణీ చేసేందుకు టెండర్ దాఖలు చేసిన టెండర్‌దారులు, సంబంధిత అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

నిత్యావసర సరుకుల సరఫరా కోసం..

నాగర్‌కర్నూల్, జూలై 31 : జిల్లాలోని వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 20 ప్రీమెట్రిక్ వసతి గృహాలు, 8 పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాలకు 2024-25 విద్యా సంవత్సరానికి నిత్యావసర సరుకులు సరఫరా చేసేందుకు గుర్తింపు పొందిన హోల్‌సేల్ కిరాణా దుకాణం నుంచి షీల్డ్ టెండర్లు కోరుతున్నట్లు అదనపు కలెక్టర్ సీతారామారావు ప్రకటనలో పేర్కొన్నారు. కిరాణా సరుకులు వసతి గృహాల వద్ద సరఫరా చేయాల్సి ఉంటుందని, టెండర్ ఫారాలను రూ.2వేలు చెల్లించి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో ఆగస్టు 7వ తేదీ వరకు పొందవచ్చన్నారు. దరఖాస్తులను 8వ తేదీ సాయంత్రం 5గంటల వరకు కార్యాలయంలో అందించాలన్నారు. షీల్డ్ టెండర్లను ఆగస్టు 9న మధ్యాహ్నం 12గంటలకు కలెక్టరేట్‌లో తెరవడం జరుగుతుందన్నారు. ఈఎండీ కింద రూ.లక్ష చెల్లించాలని, ఆసక్తిగలవారు టెండర్ ఫారాలను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాలన్నారు.

రైతుబీమా దరఖాస్తుల స్వీకరణ

తాడూరు, జూలై 31 : మండలంలోని భలాన్‌పల్లిలో మండల వ్యవసాయాధికారి సాయి రమేశ్ రైతుబీమా దరఖాస్తులను బుధవారం స్వీకరించారు. ఆధార్‌కార్డుతోపాటు పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్‌తోపాటు నామిని ఆధార్‌కార్డు జిరాక్స్‌తో ఆగస్టు 5వ తేదీలోగా వ్యవసాయాధికారులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి దీపక్, సిబ్బంది యాదగిరి, జానకిరాములు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శులు

చారకొండ, జూలై 31 : మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలకు నూతనంగా పంచాయతీ కార్యదర్శులు వచ్చినట్లు ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ బుధవారం తెలిపారు. జేపల్లికి మల్లేశ్, జూపల్లికి శ్రావణ్, కమాల్‌పూర్‌కు రవి, శాంతిగూడేనికి అల్తాఫ్ అహ్మద్, సిరుసనగండ్లకు సురేందర్‌రెడ్డి, తుర్కలపల్లికి శ్రీలత బాధ్యతలు చేపట్టారన్నారు. బాధ్యతగా పనిచేయాలని ఎంపీడీవో సూచించారు.

బాధ్యతగా పనిచేస్తేనే గుర్తింపు

ఊర్కొండ, జూలై 31 : ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, సర్వీసులో బాధ్యతగా పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. ఏఎస్సై ఇస్మాయిల్ పదవీ విరమణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఐ నాగార్జున, ఎస్సైలు వీరబాబు, మాధవరెడ్డి, మహేందర్, రాంచందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులకు వీడ్కోలు

తిమ్మాజిపేట, జూలై 31 : ఎంపీడీవో కార్యాలయంలో పనిచేసి ఇటీవల బదిలీ అయిన అధికారులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఎంపీవో బ్రహ్మచారి, జూనియర్ అసిస్టెంట్ చిన్నయ్య, పంచాయతీ కార్యదర్శులు చిన్నయ్య, పర్వతాలు, హంసలేఖను ఘనంగా సన్మానించారు. అలాగే బీఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవి, మాజీ ఎం